# నేనే హిట్లరునైతే....

నేనే హిట్లరునైతే—

ఇదేం కోరిక? విషపు కోరిక—సుఖం మళ్లే పడి వుండక—'నేను హిట్లరునైతే!' అని కోరుకోవడ మేమిటీ?

తంతారు, పళ్లు విరగ్గొడతారు, చార్లీచాప్లిన్ చేత వెక్కిరింపజేస్తారు—

ఏమీ భయంలేదు—ఏమీ చెయ్యరు—నేనే హిట్లరునైతే—ఓ! రైట్! ఫరవాలేదు—అలా కావచ్చు—బల్ల బద్దలుకొట్టి అవుతా—నేనే హిట్లరు నవుతా—అయ్యాను—గిల్లుకు చూసుకున్నాను—

నేను యుద్ధంలో చావలేదు—తన్నులు తినలేదు—నన్నెవరూ తలగొరిగి గాడిద నెక్కించలేదు—చార్లీచాప్లిన్ నన్ను ద్వేషించేవాళ్లలో, అసహ్యించుకునేవాళ్లలో, వెక్కిరించేవాళ్లలో ఒకడు కాడు. అతడికి నేను ఎకనామిక్ ప్రాపోజిషన్ను. ఇంక మీరే ఆలోచించుకోండి అటువంటివాళ్లు నన్ను ద్వేషిస్తారో, పూజిస్తారో—

పోతే, ఇతర అవాంతరాలు—

నేను పిచ్చివాణ్ణా? నాకు పిచ్చిపట్టిందా? నేను వారాల తరబడి ప్రజలముఖం చూడకుండా 'హై నెర్వస్ టెన్షన్'లో పడి కొట్టుకుంటానా? నన్ను నా అనుచరులు విసర్జించారా? ఖైదు చేశారా? నా ప్రజలు నన్ను ప్లేగువ్యాధిగా భావించి తమ యీతిబాధలన్నీ నామూలానే వచ్చాయని నన్ను ముక్కు నేలను పెట్టి రాస్తారా...

ఇలాంటివి మీరు నమ్ముతారా? నేనుమాత్రం నమ్మను—

నాకు అంత వెధవగతి రాయలేదు—

అలాంటి వెధవగతే పట్టేమాటైతే నేను హిట్లరు కావాలని ఎందుకు కోరుకుంటానూ? స్టాలినో, రుజువెల్టో, చర్చిలునో...

వాళ్ళకి ఈ వెధవగతి పట్టిందని నేను అనలేదు—ఆ విధంగా 'కమిట్' అయ్యే వెర్రివెధవను కాను. ఇంతకూ నేను అనేదేమంటే వాళ్ల ప్రసక్తి ఏమీ లేదు ఇందులో! ఈమాట చెప్పకపోతే నన్ను ఇరికించబోతారు మీరు! ఇంతకూ నేను అనేదేమిటంటే నేను హిట్లరే కావాలని కోరుకునేదెందుకంటే—పైని వర్ణించిన దుస్థితి నాకు ఎంతమాత్రమూ సంబంధించింది కాకపోవడంచేతనూ, అలాటి దుస్థితే గనక నేను హిట్లరునైతే నాకు పట్టివుండడం జరగవలసివుంటే, నేను ఆ హిట్లరునెందుకు కావాలని కోరుకుంటానూ అని చెప్పడానికే ఇదంతా!

పోతే, నాకు పట్టేగతి మంచిదై వుండాలి తప్పకుండా. లేకపోతే, నేను హిట్లరుపదవినే ఎందుకు కోరుకుంటానూ? స్టాలినో, రూజ్వెల్టునో, చర్చిలునో...

మళ్ళీ మొదటికొచ్చామా? ఇంతకీ వాళ్లను నేను ఏమీ అని 'కమిట్' కావటం లేదు. భేదవిభేదాలను చూపించడానికి చెప్పానంతే—

సరే! నేను హిట్లరునే అవడానికి నిశ్చయించా. అయ్యాను కూడను—ఇంకేమిటీ?

1945 నాటికి ఇరుకున పడ్డానన్నమాట. అంటే, లోకం అనుకున్న ప్రకారం. సరి, రష్యావాడు ప్లాను ప్రకారం బెర్లిన్ గేటు దగ్గరికి వస్తున్నాడు. నేను కుంటి గుడ్డివాళ్లను సహా ఉసికొల్పి కాకీదుస్తులు తొడిగిస్తున్నాను బెర్లిన్ గేటును కాపాడటానికి. ఆస్పత్రిలలో మంచం నేస్తున్నవాళ్ళను కూడా లేపించాను.

ఇంకేమిటి?

చర్చిలు వార్నింగు—అచ్చం మీరు పత్రికలలో చూసిన మాదిరిదే.—"రష్యావాడు నీచేత ఉచ్చపోయించకుండానే నువ్వు నాచేతికి నీ పిలకను అందించావంటే..."

మాస్టర్ షాట్! భలే సలహా!




# తిరిగి బర్మాలో పలకు

"అజేయసైనికులు" అనుకున్న జపానువారు ప్రతిచోటనూ తమ తాత ముత్తాతల్ని కలుసుకుంటున్నారు. పిక్కబలంకొద్దీ పౌడుతీస్తున్నారు.

మణిపూరు, బర్మా రంగాలలో అయిదు జాపనీస్ డివిజన్లు సర్వనాశనం చెయ్యబడ్డాయి. 50,000 మంది జపాను సైనికులు చంపబడ్డారు. మన విమానాల బాంబులదెబ్బలకు ఆహుతిఅయిన వేలకొలది జపానువారిసంఖ్య యిందులో చేర్చబడనేలేదు. కొంతకాలం మన సైనికులు శత్రువులదెబ్బకు కాచుకొంటూవున్న బర్మాలో, ఇప్పుడు మనవారే నిస్సందేహంగా శత్రువుపై దెబ్బతీస్తున్నారు. జపాను ఆక్రమిత భూభాగం మైలుతరువాత మైలుచొప్పున శత్రునిర్ముక్తం చెయ్యబడుతూవుంది.

జపాను యిప్పుడు ప్రతిచోటనూ వరుసపెట్టి దెబ్బలుతింటూ వుంది. మిచ్చినా మొదలు, బెంగాల్ అఖాతంవరకూ అన్ని యుద్ధరంగాలలో మిత్రసైనికులదే పైచెయ్యి.

(దిమాపూరు — కోహిమా — బిషన్‌పూరు — పలేల్ — మిచ్చినా)
మిత్ర విజయమార్గంలో యివి మైలురాళ్లు.




దేశీయ యుద్ధశంక ప్రచురణ AAA 1310 TG

అందులో నేవుంది నా జీవితపు రహస్యమంతా— నేను వెర్రి వెధవనే హిట్లరునయ్యానా? నా పిలక ఎప్పుడూ ఇంగ్లీషు ఛానల్ వైపే ఎగురుతూవుంటుంది—రష్యావాళ్లు నన్ను చిత్రవధ చేస్తారు దొరికానంటే. బ్రిటిషువాళ్లంటారా — మీరే చూస్తారుగా ఇకముందు ఏవిధంగా వియ్యమందదలుచుకున్నామో! నేను వెర్రి వెధవనై హిట్లరునవలేదు. ఇంత బ్రతుకూ బ్రతికి ఎర్రజెండా కింద అర్ధాంతరపు చావుకు గురి అయ్యే క్షుద్రజీవిని కాను నేను. నా భవిష్యత్తు ఇంకా ఎంత శోభాయమానంగా వెళ్లాలో?

ఇంతకూ వెళ్లినవన్నీ కష్టదినాలే నాకు. ముందు రాబోయేనే వెన్నెలపండగ. మళ్ళీ నా బెర్లిన్‌లో నన్ను పుణ్ణిస్వాగనకోండి—మూడో ప్రపంచ మహా సంగ్రామం తీసుకువస్తానేమోనని!

పోనీ, బెర్లినే కావాలని నేను అఘోరించటం లేదే! కట్టుగుడ్డలతో పైకివచ్చిన జగద్వ్యాప్య సంభూతుణ్ణి. ఉండే రాజ్యాలూ, పోయే రాజ్యాలూ, పరువూ మర్యాదల బాధా, సాంప్రదాయాలూ, ఆచారాలూ, హక్కులూ, హద్దులూ ఇవి నాకేమీ లేవు. కట్టుగుడ్డలతో రాకెట్‌లా పైకి లేచాను. పేగబోలాలలో నటరాజనృత్యం చేశాను. అల్పులను హతమార్చాను 'గాస్పెల్ ఆఫ్ ది సూపర్‌మాన్'కు దివ్య నీరాజనాలు సమర్పించాను. ఇంతటివాణ్ణి ఒక్క బెర్లిన్ సరిహద్దులలోనే ఉండాలని కోరుకుంటూనా? సరిహద్దులు కలిగివుండేటంత సంకుచిత హృదయుణ్ణి కాను నేను.

"వి- 4" వెళ్ళినంతమేర బెర్లిన్ చుట్టూరా బిరిగీసి ఆ బిరికి అవతలేగాని లోపల నేను వుండకూడదని శాసిస్తాల్లేవుంద చూడగా—ఇంతకంటే నేను కోరుకునేదేముందీ? ఛానలుకుఅవతలవుంటే నా "కౌమరుం ప్రాయపు..." ఆశయాలన్నీ సిద్ధిస్తాయి. అల్పప్రాణులు తెచ్చిపెట్టిన యుద్ధఫలితంగా ఆ ఆశ కుసిద్ధి నాకు ఇంతవరకూ లభించలేదు—త్వరలోనే చర్చిలు మామ పుణ్యమా అంటూ ఛానల్ దాటే అవకాశం రాబోతూంది.

ఆనాడే పశ్చిమరంగంలో యుద్ధం ముగుస్తుంది.

ఆనాడే నేను ఆరిక రాజకీయ జీవితాన్ని శాశ్వతంగా విడిచి వెసెండు సాంఘిక రంగంలో పాదం మోపి రవి అస్తమించని మహాసామ్రాజ్యాన్ని పాలించే జాతియొక్క సాంఘిక జీవనానికి ఒక కొత్త తేజస్సునిచ్చి, దాన్ని సరి కొత్త పంథాలలో పరుగులు తీయిస్తాను.

నాకు తెలుసును—నావల్ల అమెరికన్లుకూడా ఇలాంటి ప్రయోజనాలనే ఆశిస్తున్నారని. కాని, ముందుగా చర్చిలు మామ ఆహ్వానాన్ని అందుకు తీరాలి. అతడికెంతో ఋణపడివున్నాను. ఆపైన అమెరికాకు ఒక జాలీట్రిప్పు—అప్పటికి హాలీవుడ్ మళ్ళీ కలకలలాడుతూ వుంటుంది. అది నా పోస్టు వార్ ప్లాన్.

ఇప్పుడేంటంటారా? ఇంక నేను చేసేదేమీ లేదు—రష్యన్లు ఎంత త్వరగా బెర్లిన్ గేటుదగ్గరకు వస్తే మీకూ నాకూ యావత్ప్రపంచానికీ అంత మేలు. ఈపాటికి అప్పుడే తెడ్డు చేత్తో పుచ్చుకుని నావమీద నించుని నేను వస్తున్నానేమోనని ఆశతో ఎదురు తెన్నులు చూస్తూవుంటాడు చర్చిలు—ఛానెలుకు ఇవతల లేవు. ఒకకప్పు వేడి టీ గ్లాసులో పోసి సిద్ధంగా ఉంచమని చెప్పండి. వస్తున్నా. వీలైతే, ఊసుపోకకు ఒక వెస్టెండ్ అమ్మాయి కూడా!!


## కొత్త తరహా * * *

* వ్యంగ్య రచనలు
* వ్యంగ్య చిత్రాలు
* అతి చిన్న కథలు
* పొట్టి నాటికలు
* తేలికైన వ్యాసాలు
* ఘాటైన విమర్శలు కావాలి

ప్రకటింపబడిన రచనలకూ, వ్యంగ్యచిత్రాలకూ తగినప్రతిఫలం ఇవ్వబడును.

తొలిసారి కలంపట్టి వ్రాసే ఉత్సాహవంతుల ప్రయత్నాలకు తగినంత చేయూతనూ ప్రోత్సాహాన్ని ఇవ్వడం మా ప్రథమ కర్తవ్యం.

ఆనందవాణి, 12, తంబుశెట్టివీధి, మద్రాసు